


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 7 నవంబర్ 2024 14 పేజీలు


# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో.. చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో (మిగతా 2లో)







# రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు

- కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్
- కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచనలు
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్

2లో



## అంధకారంలో
# గంగాధర బస్టాండ్

- చీకట్లో ప్రయాణికుల ఇబ్బందులు
- విషపురుగుల భారిన పడితే బాధ్యులు ఎవరు?
- సమస్యలపై పట్టింపు కరువు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం టీజీ ఆర్టీసీ బస్టాండ్ అంధకారానికి నిలయమైంది కనీస వసతులు కరువైంది. బస్టాండ్లో విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులు ప్రధాన చౌరస్తా వద్ద ఉండాలా.. బస్టాండ్ వద్ద ఉండాలా.. అనే మీమాంసలో (మిగతా 2లో)



## ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రథమ చికిత్సపై
# అవగాహన కలిగి ఉండాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ ప్రథమ చికిత్స కీలకం

2లో



## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా
# తనిఖీ చేసిన మంత్రి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖా పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ (మిగతా 2లో)



# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు . సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంధకారంలో గంగాధర బస్టాండ్

(మొదటి పేజీ తరువాయి)

కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధానకూడలి వద్ద ఉంటే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే బస్సులు బస్టాండ్ ప్రాంతానికి రావడంతో గమ్యస్థానాలు చేరుకునే అవకాశం పోతుందని, బస్టాండ్ కు వెళ్తే బస్టాండ్ ప్రాంతంలో ఉన్న పరిస్థితిరాత్రులు దనియంగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రుళ్ళు ఎలాంటి విద్యుత్తి దీపాలు లేకపోవడం వల్ల బస్టాండ్ ఆవరణ అంతా చిమ్మని చీకట్లో విలయ తాండవం చేస్తుంది.. ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండడం వల్ల విష పురుగులు కూడా తిరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు నైట్ హాల్టు బస్సుల కోసం రాత్రి 9:00 వరకు చిమ్మని చీకట్లో బస్టాండ్ ఆవరణలో బిక్కుబిక్కుమంటూ వేచి చూస్తున్న సంఘటనలు ఎదురవుతున్నాయి. ఇంత దయనీయమైన పరిస్థితిని అధికారులు గుర్తించకపోవడం శోచనీయం. అనుకోని సంఘటన జరిగితే బాధ్యు లు ఎవరు చిమ్మని చీకట్లో బస్టాండ్ లో ఎదురుచూస్తున్న మహిళ ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు జరుగుతే బాధ్యులు ఎవరనేది ప్రశ్నగానే మిగిలి ఉంది. రాత్రి విష పురుగులు తిరిగితే ప్రమాదమే ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉన్న సమయంలో బస్టాండ్ ఆవరణ అంత పిచ్చి మొక్కలతో ఉండటం మూలాన విష పురుగులు తిరిగే ప్రమాదము పొంచి ఉంది.. నేను పెగడపల్లి వైపు వెళ్ళవలసి ఉంది... కరీంనగర్ నుండి వచ్చే బస్ కోసం గంగాధర బస్టాండ్కు వచ్చా. బస్టాండ్ ఆవరణలో అంత చీకటిగా ఉంది. విద్యుత్ దీపాలు లేకపోవడం బాధాకరం. చాలా భయమేసింది. ఇంటికి వెళ్లలేక బంధువుల ఇంటికి వెళ్లి పోవాల్సి వచ్చింది. ప్రభుత్వం అధికారులు గుర్తించి బస్టాండ్ లో సమస్య లేకుండా చూడాలి

**– ప్రియ, ప్రయాణికురాలు**

## ప్రతి ఒక్కరూ సిపిఆర్ ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



అత్యవసర సమయాల్లో ప్రాణాలు నిలబెట్టే సి పి ఆర్ ప్రథమ చికిత్స పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా బుధవారం ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాలు, హోటల్లు,పంక్చర్ షాప్,పెట్రోల్ పంపులు నడిపే వారికి పట్టణంలోని కె కన్వెన్షన్ హాల్ లో సిపిఆర్ ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో మొదటి సారిగా స్పందించేది ఆ పరిసరాల్లో ఉన్న వివిధ షాప్ ల వారేనని,వారికి సిపిఆర్ ప్రథమ చికిత్సపై గురించి అవగాహన ఉంటే చాలా వరకు ప్రాణాలు కాపడవచ్చని వెల్లడించారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నారన్న ఎస్పీ, ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుందన్నారు. గోల్డెన్ అవర్(గంట) సమయంలో సరైన ప్రథమ చికిత్స అందిస్తే ప్రమాద బాధితున్ని కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమన్న విషయం అందరూ గమనించాలని సూచించారు. సోషల్ మీడియాలో చూసి ప్రమాదాలు జరిగినప్పుడు సీపీఆర్, ప్రథమ చికిత్స చేస్తున్నారని, అవగాహన లేని ప్రథమ చికిత్స వల్ల మరింత నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ వేలేజ్ కమిటీలో భాగంగా జిల్లాలో ప్రధాన రహదారులకు అనుకోని ఉన్న దుకాణాల యజమానులకు సరైన ప్రథమ చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. రోడ్ ప్రమాదాల్లో క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన వారికి గుడ్ సోమేరిటియన్ పేరిట అవార్డులో రివార్డులు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో, స్పృహ తప్పి పడిపోయిన,ఎండ దెబ్బ తగిలిన,పాము కాటుకు గురైన,గుండె పోటు వచ్చిన సందర్భాల్లో ఎలాంటి ప్రథమ చికిత్సలు అందించాలనే విషయాలపై కరీంనగర్ రెనే హాస్పిటల్, సిరిసిల్లలోని శ్రీ లక్ష్మి నరసింహ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య నిపుణులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వసంత్ తోపాటు వైద్య నిపుణుల, సి.ఐ లు కృష్ణ,మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి గోమాతను అందజేసిన దంపతులు

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన దంపతులు గోమాతను అందజేసి భక్తిని చాటుకున్నారు. అర్న కొండకు చెందిన పిల్లల మర్రి విజయలక్ష్మి బుచ్చయ్య, పిల్లలమర్రి అనూష రామన్న దంపతులు గోవును కార్తీక మాసం సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయానికి అందజేశారు.జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవ్య కుమారులు లకు గోమాతను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబీకులు మేఘన,అక్షయ్ కుమార్,హైమావతి,జ్ఞాన సరస్వ ఆలయ భక్తులు గుర్రం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఎన్ హెచ్ ఎం డైరెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల, నేరెళ్ల, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల, పెద్ద బోనాల, ముష్టిపల్లిలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు, తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యం కాంటా వేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్ వీ కర్ణన్ మాట్లాడారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటికే 248 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆధ్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.

**- ధాన్యం బస్తాలపై స్టాంపింగ్ వేయాలి**

కొనుగోలు కేంద్రాల నుంచి తరలించి ధాన్యం బస్తాలపై సెంటర్ పేరు సరిగ్గా కనిపించేలా ముద్ర వేయాలని ఆదేశించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాల పై వేసిన స్టాంపు లు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వచ్చే రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలని సూచించారు. ఎవరూ ముందుకు రాకపోతే ప్రత్యామ్నాయంగా ఉన్న గోదాములకు తరలించాలని ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఇక్కడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, మెప్మా డీఎంసీ రాజేశం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదన్నారు. తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు.కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు.కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు. రేపు కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## ఉద్యోగుల హక్కుల సాధనలో కూడా టిఎన్జీవో సంఘం ముందు ఉంటుంది

**- ఉద్యోగులందరూ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలి**

**- టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉద్యోగులందరూ టిఎన్జీవోల్లో సభ్యత్వ నమోదు చేసుకుంటూనే ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఒక డి ఏ పట్ల చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ చేసి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో కూడా టి ఎన్జీవో సంఘం ముందు ఉంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు కొత్తపెల్లి మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్ ఉమెన్ వింగ్ చైర్మన్ శారద జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు సర్దార్ ఆర్మీ దర్ సింగ్ జిల్లా సంయుక్త కార్యదర్శి మన్మీత్ సింగ్, నగేష్ గౌడ్ లవ కుమార్ సుధాకర్ కిషన్ యుగేందర్ శివ అజయ్ బాలు స్వామి నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల
గురువారం 7 నవంబర్ 2024 3

## గ్రామపంచాయతీ కార్మికుల హామీలను నెరవేర్చాలంటూ నిరసన దీక్ష

**సూర్య, సిరిసిల్ల టౌన్**

గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000 అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ఒక్కరోజు దీక్ష చేపట్టారు. నవంబర్ 20 వరకు డిమాండ్లను పరిష్కరించకుంటే నిరవదిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపా యలు అందించాలని వేతనాలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెలనెల సిబ్బంది అకౌంట్ లలో జమ చేయాలని, తదితర డిమాండ్లతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిఐటి యు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్షా కార్యక్రమం కార్యక్రమం చేపట్టి అధికారులకు వినతి పత్రాన్ని



అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య, కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయ తీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లిం చాలని అన్నారు. ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ఉద్యోగులకు నేరుగా వేతనాలు ఇచ్చే విధంగా వేతనాలను గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వ్యవస్థ ఏర్పడి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయకపోవడం ప్రభుత్వాల దివాలా కోరు విధానాలకు నిదర్శనం అన్నారు. తరాలు, ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ బ్రతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 20వ తేదీలోపు గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమ స్యలు అన్నింటిని పరిష్కరించకుంటే నిరావధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐ టియు జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, వర్కోలు మల్లయ్య, మహేష్, శేఖర్, శ్రీనివాస్, అంజయ్య, నర్సయ్య, లక్ష్మణ్, రవీందర్, రాజు, అనిల్, పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

**సూర్య, వేములవాడ**



వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంకి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్ రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గురించి చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం ఆఖరి రోజుని ఆర్డీవో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు నమోదు చేసుకున్న ఓటర్ల వివరాలను బూత్ లెవల్ అధికారులు ఈ నెల 13 వ తేది వరకు వెరిఫికేషన్ చేయడం జరుగుతున్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 31 డిసెంబర్ వరకు కొనసాగు న్నారు. 31 డిసెంబర్ వరకు కొత్త ఓటర్ నమోదు, చనిపోయిన ఓటర్స్ తొలగింపు, డబుల్ ఓటర్స్ తొలగింపు, ఓటరు పేర్లు తప్పు, ఒప్పుల సవరణ, ఓటర్ల స్థల మార్పిడి వంటి తదితర ప్రక్రియ కొనసాగుతున్నారు. జనవరి 6న తుది జాబితా వెలువడునన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు వి నిత్యానంద రావు, బీఆరెస్ నాయకుడు పోలాస నరేందర్, బీజేపీ నాయకుడు హన్మాండ్లు, టిడిపి నాయకుడు సిహెచ్ రామస్వామి గౌడ్, వేములవాడ మండల డిప్యూటీ తహశీల్దార్ జి.రజిత, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, బోయినపల్లి**

ఇటీవలే నూతనంగా బోయినపల్లి మండల తహసీల్దార్‌గా నియామకమైన నారాయణ రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ బాబు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి

**- ఎంపీడీవో లక్ష్మీనారాయణ**

**సూర్య, తంగళ్లపల్లి**




తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళా శాలలో ఓటు హక్కు పై అవగా హన సదస్సు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వారు తప్పనిసరిగా ఓటుగా నమోదు అవ్వడమే కాకుండా ఓటు హక్కు ప్రాధాన్యతను కూడా తెలుసు కోవాలన్నారు. ఓటు హక్కు వినియోగంపై విద్యార్థినిలకు సూచించారు. అనంతరం విద్యార్థినిలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పర్యవేక్షకులు రమేష్, కళాశాల ప్రిన్సిపల్, అంగన్వాడి బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు బాపురెడ్డికి ఘన నివాళులు

**- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుల పరామర్శ**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి వాస్తవ్యులు, నిజామాబాద్‌లో ప్రముఖ డాక్టర్, తెలంగాణ ఉద్యమ కారుడు, డాక్టర్ జాల బాపురెడ్డి ఇటీవల మృతి చెందాడు. దినకర్మ కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని కొంపెల్లిలో జరుపగా మాంకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్, జిల్లా మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి, అనంత గిరి పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాపురెడ్డి తెలంగాణ ఉద్యమంలో చేసిన పోరాటంను గుర్తు చేసుకున్నారు. సీనియర్ నాయకులు మధన్ మోహన్ రెడ్డి, నాయకులు వడియాల సత్యనారాయణ రెడ్డి, రెడ్డి ముత్యం రెడ్డి, వడియాల సురేందర్ రెడ్డి, పోరెడ్డి ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం పచ్చధనంపై గ్రామ గ్రామాన కళాకారుల అవగాహన సదస్సులు

**సూర్య, ముస్తాబాద్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ముస్తాబాద్ మండలం రామిరెడ్డి పల్లె గ్రామములో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యములో స్వచ్ఛధనం పచ్చధ నం కార్యక్రమం పై కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం, ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు చాలా సుఖ సంతోషాలతో ఉంటారని, చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చనీ చెట్లను ప్రతి ఒక్కరి ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్ల వాడకం ఆరోగ్యానికి హానికరమని, బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని తరిమేయాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో సాంస్కృతిక సారథి టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బోయనపల్లి మండలంలో ఘనంగా ట్రాక్టర్ యజమానుల దినోత్సవం

**సూర్య, బోయినపల్లి**



ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం పుర స్కరించుకొని బోయినపల్లి మండల కేంద్రంతో పాటు తడగొండ లో ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ యజమానుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో పెద్దమాలయం నుండి గ్రామంలో ట్రాక్టర్లతో ర్యాలీగా తరలి వెళ్ళగా తడగొండ లో అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా గ్రామంలో డీజే చప్పుడుతో ర్యాలీగా తరలి సంబరాలు జరుపుకున్నారు. ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ ముఖ్య పాత్ర పోషిస్తూ రైతుకు వెన్నుదన్నుగా ఉంటుందని అన్నారు. రైతుతోపాటు ట్రాక్టర్ యజమాని సైతం మట్టిని నమ్ముకుని బతుకుతున్నమన్నారు రైతులకు ఎప్పుడు అందుబా టులో ఉంటూ సేవలు చేస్తున్నామని అలాంటి ట్రాక్టర్ యజమానులను ప్రభుత్వాలు సబ్సిడీ పరంగా రుణాలపరంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, గుంటి శంకర్, సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రేండ్ల గంగరాజు, బొజ్జ ప్రభాకర్ ఉపాధ్యక్షులు గోగురి తిరుపతిరెడ్డి, బొయిని పరశురాములు, ప్రధాన కార్యదర్శి శీలం గంగారెడ్డి, క్యాషియర్ చెపూరి మహేష్, బొజ్జ రవి, చిందాం శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, కన్నం రాజు, ఎడపల్లి లచ్చయ్య యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానిం చారు. పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు కటకం శ్రీనివాస్, జంగిటి రాజు, మాణిక్య సంధ్యారాణి, పీచు సుభాష్ రెడ్డి, తారాచంద్ లను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళీ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలల హక్కులకై ఉద్యమించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు తలపెట్టిన మాలల మహా పాదయాత్ర ఈనెల 20న జిల్లాకు విచ్చేస్తుందని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు రాగుల రాములు, రొడ్డ రామచంద్రం, ఎడ్ల రాజ్ కుమార్, దోసెల చంద్రం, మంగా కిరణ్, పాటీ కుమార్ రాజ్, తిక్కల సాగర్ లు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో మాల మాదిగలను వేరు చేసే కుట్ర జరుగుతుందని, ఐక్యతతో ఉంటే అన్ని సాధించుకోవచ్చని ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానా డు జాతీయ అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఖమ్మంలో ప్రారంభించిన మాలల మహాపాదయాత్ర ఈ నెల 20న సిరిసిల్లకు చేరుకుంటుందని తెలిపారు. సిరిసిల్లలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మాలలు మాల ఉపకులాలు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, ప్రతిపక్ష నేతలు మాలలపై విషం కక్కే ప్రయత్నం మానుకో వాలని, ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## కోనరావుపేట ఎస్సైగా ప్రశాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్‌గా ప్రశాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. నేరా లను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభా కాంక్షలు తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 7 నవంబర్ 2024


# రైతులను మోసం చేసిన దళారిపై కేసు నమోదు

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల రైతులవద్ద గత వరి పంట కాలంలో ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వకుండా రైతులను దళారి ఇబ్బంది పెడుతున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కొడిమ్యాల లోని స్థానిక రైతులు కొందరు జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన జిల్లా ప్రత్యేక అధికారి వెంటనే పూర్తి స్థాయిలో సంబధిత సమాచారం ను తీసుకొని కేసు నమోదు అయ్యే విధంగా చూడాలని కొడిమ్యాల మండల తహ శీల్దార్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు, కొడిమ్యాల వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను బుదవారం సందర్శించి రైతులతో ప్రత్యేకంగా జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్, కలెక్టర్ సత్యప్రసాద్‌లు మాట్లాడారు. ఈ సందర్బంగా కొడిమ్యాల లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రం



వద్ద స్దానిక రైతులు గత వరి పంట కాలంలో ధాన్యంను దళారికి అమ్మి మోసపోయాం ఇప్పటి వరకు వరి ధాన్యం కొనుగోలు చేసిన దళారి డబ్బులు ఇవ్వలేదు దళారులను నమ్మి మోస పోయామని మాకు న్యాయం చేయాలని తమ ఆవేదనను వ్యక్తం చేస్తు జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్ దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి రైతులను మోసం చేసిన దళారి పై కేసు నమోదు చేయాలని కొడిమ్యాల మండల తహశీల్దార్ ను ఆదేశించారు.కనీసం ఇప్పుడైనా మాకు న్యాయం జరగాలని స్థానిక రైతులు ఆవేదనతో ఆశాభావంను వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్ మాట్లాడుతూ రెట్కతులు దళారులను నమ్మి మోసోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాల ద్వారా ధాన్యంను అమ్ముకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్, జిల్లా కలెక్టర్ సత్యప్ర సాద్,అడిసనల్ కలెక్టర్ లత, పిఆర్ డివో రఘువరన్,ఆర్డీవో మధుసూదన్,తహసీల్దార్ రమేష్,ఎంపిడివో స్వరూప,మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, ఎఈవోలు గ్రీష్మ, శ్రీలత,రాజేష్, ఎపిఎం రాజేష్, సీసీ లు పద్మ, మంగ, వీరకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, ఆర్ఐ కర్నాకర్,అధికారులు, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

### - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ధర్మపురి మున్సిపల్ కార్యల యం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభోత్సవ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంత మంది పేదవారున్నారు, వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా తెలుసుకోవడానికే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర



కుటుంబ సర్వేను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరించడం జరుగుతుందనీ, దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల నుండి కచ్చితమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అధికారు లకు సహకరించి పూర్తి వివరాలు వారికి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కమిషనర్, ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్లు సంగనబట్ల సంతోషి, సయ్యద్ యూసుఫ్, అయ్యోరి వేణు గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, రఫీయొద్దీన్, ఒడ్డేటి రాజయ్య, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం అభినందనీయం

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం చాలా సంతోషకరం అని, అభినందనీయం అని బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ సూచించారు,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో 139 బీసీ కుల సంఘాలకు చెందిన ప్రజలు ఎక్కడికక్కడ తమ కులాల జనాభా లెక్కల వివరాలు ఇంటింటికి వచ్చే ఎన్యుమారెటర్లకు సమ గ్ర సమాచారం అందించాలని అన్నారు.రాహులు గాంధి దేశ వ్యాప్తంగా కుల గణన చేస్తామని ప్రకటించడం ఎంతో ధైర్యంతో కూడిన సాహసం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి

**సూర్య జగిత్యాల**

ఈనెల 8 నుండి హైదరా బాదులో జరగబోయే రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ అండర్ 14 బాల బాలికల పోటీలకు జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 8వ తరగతి చదువు తున్న టీ అక్షిత్ ఎంపిక య్యారు. అక్షిత్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాస్కెట్బాల్ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించను న్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆనందరావు, సూర్య ప్రకాష్, శ్రీనివాస్, పద్మ, విద్యాదేవి, సురేందర్, మల్లికార్జున్, అరుణ, సంజీవయ్య, సుమలత ప్రముఖ వ్యాపారవేత్త అశోక్ అక్షిత్‌కు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఒక జత షూస్‌ను అందజేశారు.

## పొలం బాట కార్యక్రమం

**సూర్య పెగడపల్లి**

మండలంలోని సుద్ధపల్లి గ్రామంలో బుధవారం విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల డివిజనల్



ఇంజనీర్ రాజిరెడ్డి పాల్గొని రైతులకు పొలం బాటపై రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోయినచో రైతులు కాకుండా విద్యుత్ సిబ్బందికి తెలిపినచో వారే వచ్చి ఫీజు వేస్తారని, ట్రాన్స్ఫర్, ఫీజులు ముట్ట కుండా ఉండాలని, రైతులకు అవగాహన లేకుండా స్విచ్ ఆఫ్ ఉన్నది అను కోని ఎక్కితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మా విద్యుత్ సిబ్బం దికి తెలిపినచో ఎలాంటి విద్యుత్ సమస్యనైనా వారు వచ్చి సరి చేస్తారని కనుక విద్యుత్ ప్రమాదాలు నుంచి రైతులు దూరంగా ఉండాల్సిందిగా సూచించారు. అలాగే ప్రతి రైతు తన బావి వద్ద ఉన్న స్టాటర్ బాక్స్‌కు కెపాసిటర్ ను బిగించుకున్నట్లయితే రైతు మోటారు, ట్రాన్స్ఫార్మర్ కాలిపో కుండా, తక్కువ సమయంలో ఎక్కువ నీరు వచ్చే విధంగా కెపాసిటర్ పనిచేస్తుందని డిఈ తెలిపారు. కార్యక్రమంలో ఏ డి ఈ వరుణ్ కుమార్, ఏఈ మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంబించిన ఎంపిడివో

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలంలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండల ప్రజా పరిషత్ అధికారి లచ్చాలు ప్రారంబించి నారు. నర్సిం హులపల్లె కొలువాయి సెంటర్లను ప్రారంభం చేయటం జరిగినది. సీసీ రమేష్ నాయక్,



పుష్పాలత. ఉదయ, నీరజ రైతులు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పేట ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కేంద్రంలో



మౌళిక సదుపాయాలు, ధాన్యం వివరాలు,తేమ శాతం తదితర అంశాలను పరిశీలించారు. రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని సేకరించాలని నిర్వాహకులతో అన్నారు. వారితో అర్బన్ మండల తహసిల్దీ దార్ రాం మోహన్, ఎపియం వి.గంగాధర్, సి.సి.విద్యాసాగర్, వి.ఓ.అధ్యక్షురాలు లక్ష్మి, పలువురు రైతులు, కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షునికి నేతకాని సంఘం ఘన సన్మానం

**సూర్య,ఎండపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణు లు, ప్రముఖ వైద్యులు, డాక్టర్ గురువా రెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సంద



ర్భంగా, అభిమానులు కొండాపూర్ నేత కానీ సంఘం సభ్యులు బుధవారం వారి నివాసంలో ఘనంగా, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం సభ్యులు, దర్శనాల లక్ష్మణ్ నేత, జాడి దేవేందర్, దుర్గం సురేష్, దుర్గం నరేష్ దుర్గం సాయిమధు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య-కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కోరుట్ల పట్టణముతో పాటు మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ



లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. కోరుట్ల మండలానికి సంబంధించిన 4,65,336/-రూపాయల విలువగల 46 కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్ కౌన్సిలర్లు పోగుల ఉమారాణి, బట్టు సునీల్, ఫయేం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్‌లు అందించిన ఉపాధ్యాయ బృందం

**సూర్య, ఎండపల్లి**

మండలంలోని పాత గూడూరు మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో 27,000



రూపాయల విలువైన 90 టీ షర్టులు, టై, బెల్ట్, ఐడి కార్డులను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణి చేయడంపై సమాజానికి, మార్గ నిర్దేశం చేసే ఉపాధ్యా యులను వారి సేవా దృక్పథాన్ని పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు చింతపండు శేఖర్, ఉపాధ్యాయులు మారం శ్రీనివాస్, కట్ల ఆంజనేయులు, చోటేమియ ఆఫీస్ సబార్డినేట్ శంకర్ పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ పరిష్కారా నీకికెపాసిటర్ లను అమర్చుకోవాలి

**సూర్య కోరుట్ల రూరల్**

టి జి ఎన్ పి డి సి ఉన్నల్, సూపెరింటెం డింగ్ ఇంజనీర్ సాలీయా నాయక్ అధ్వ ర్యంలో కోరుట్ల రూరల్ సెక్షన్ మోహనరా వుపేట గ్రామంలో ఈరోజు ఉదయం



పొలం బాట కార్యక్రమం నిర్వహిం చారు.దీని ముఖ్య ఉద్దేశం రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకో వాలి. విద్యుత్ పరంగా ఏమన్నా సమస్యలు ఉంటే మీ యొక్క విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్కరిం చుకోవాలి పోలాల చుట్టూ అక్రమం గా విద్యుత్ కంచేలు ఎర్పాటు చేయరా దని అని తద్వారా రైతులు మరియు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకో వాలని ఎక్కడైనా ప్రమాదం సంభవించే స్థలం ఉంటే మీ అధికారులకు వెంట వెంటనే తెలు పాలని ఆయన అన్నారు.ఈ కార్య క్రమం లో డిఈ, మెట్టుపల్లి గంగారాం కోరుట్ల టౌన్ ఏడిఈ అంజన్ రావు, కోరుట్ల రూరల్ ఏఈ, శ్రీనివాస్, సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి
గురువారం 7 నవంబర్ 2024



## పది పరీక్షల్లో ఎక్కువ 10 జి.పి.ఏలు సాధించేలా కార్యాచరణ

**- పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

**- ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అధిక సంఖ్యలో 10 జీపిఏ సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఎల్.ఐ.పి అమలు, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులకు



అమలు చేస్తున్న ఎల్.ఐ.పి కార్యక్రమం పకడ్బందీగా జరగాలని, విద్యార్థులను ఉత్సాహ పరుస్తు వారికి పాఠ్యాంశాలు సరిగ్గా అర్థమయ్యే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే సరిపోదని, రాబోయే పరీక్షలలో ఎక్కువ మంది విద్యార్థులకు 10/10 జీపిఏ వచ్చే విధంగా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉన్నత పాఠశాల లోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో కోతలు ఉండొద్దు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ధాన్యం అమ్మిన తర్వాత రైతులకు రైస్ మిల్లర్ల తో సంబంధం వుండొద్దని, ధాన్యం కొనుగోలులో కోతలు విధిస్తే సహించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. మండలం లోని నిమ్మనపల్లి, నిట్టూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికి తావు ఇవ్వనని స్పష్టం చేశారు. ప్రస్తుత సీజన్ వడ్లను కొనుగోలు సందర్భంగా ఎక్కడైనా కటింగ్ చేస్తే తాను అక్కడికి వచ్చి వాలతానని, సన్న రకాల ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు వడ్ల కటింగ్ పేరున కట్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సన్న రకం వడ్ల విషయంలో ఎలాంటి సందేహాలకు తావివ్వకూడదని, పరిమితం లేకుండా ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మినప్పటికీ అమ్మిన మొత్తానికి వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, రైతు ప్రభుత్వంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం అన్యాయం జరిగిన తాను ముందుండి రైతుల పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప సహకార సొసైటీ చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి వైస్ చైర్మన్ మాదాసి ఆంజనేయరావు కార్య నిర్వహణ అధికారి మెట్టు మదన్మోహన్ డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పత్తి కి మద్దతు ధర

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే పత్తి తేమ శాతం తక్కువగా ఉంటే మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని నిమ్మనపల్లిలోని మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తేమశాతం 8 నుండి 12 శాతం లోపల వరకు ఉంటే కనీసం మద్దతు ధర 7,521/- నుండి 7,421/- వరకు లభిస్తుందని అన్నారు. సీసీఐ కొనుగోలు చేయాలంటే మా మిల్లుకు లూజు పత్తి రూపంలో తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప ఉన్నతశ్రేణి కార్యదర్శి పృథ్వీరాజ్, సి సి ఐ అధికారులు రత్నాకర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఇంటికి చేరుకున్న కుటుంబ సర్వే బృందాలు

**- పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే చేయాలి**

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమగ్ర ఇంటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే బృందాలు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇంటికి చేరుకుని కలెక్టర్ ఇంటికి హౌస్ లిస్టింగ్ చేస్తూ స్టిక్కర్ ను బృందాలు అతికించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే బృందాలను ఉద్దేశించి మాట్లాడుతూ పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని తెలిపారు.నవంబర్ 6 నుంచి నవంబర్ 8 వరకు మూడు రోజులపాటు ప్రతి ఎనిమిరేటర్ తన పరిధిలోని 150 ఇండ్లను చెక్ చేసుకుని స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, తరువాత ప్రతిరోజు 10 ఇండ్ల చొప్పున 15 రోజులలో సర్వే పూర్తి చేయాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు అవసరమైన సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య జూలపల్లి**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనో హర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలకు కష్ట సుఖాలలో అన్నివేళలో అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న నల్ల మనోహర్ రెడ్డి సుఖ సంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ రాబోయే కాలంలో నియోజక వర్గ ఎమ్మెల్యేగా ప్రజా సేవచేసే యోగం కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్,మాజీ డైరెక్టర్ తొగరు శ్రీని వాస్, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి,లాల్ మహ్మద్, పొలగాని సతీష్,గుమ్మడి రాజిరెడ్డి, తుమ్మరాజు, సత్యనారాయణ, అబ్బుమియ,మద్దెల నరేష్,లెక్కల వజ్రారెడ్డి,వంగపెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో సహకార కేంద్ర బ్యాంక్ నూతన భవనానికి మంత్రి శ్రీధర్ బాబుచే భూమి పూజ

**సూర్య మంథని రూరల్**

మంథని పట్టణంలోని ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చే భూమి పూజ నిర్వహిస్తున్నట్లు కెడిసిసిబి మంథని బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమమునకు కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ అధికారి సత్యనారాయణ రావు, ముఖ్యకార్యనిర్వాహణాధికారి పింగిలి రమేష్ ,సింగిల్ విండో కొత్త శ్రీనివాస్, మునిసిపల్ చైర్మన్ పెండు రమా సురేష్ రెడ్డి, మంథని సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.బ్యాంకు ఖాతాదారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పండుగ ప్రకటిస్తే సరిపోతద... పైసలు ఎవరిస్తారు..

**సూర్య మంథని రూరల్**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు సదర్ పండుగ ఉత్సవాలు ప్రభుత్వ పరంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం సంతోష కరమే కానీ పండుగ ఖర్చు ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అఖిలభారత యాదవ సంఘం మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు కనవేణ శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం మంథని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెగడ శ్రీనివాస్ యాదవ్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులు పస్తులుండి పండుగ చేసుకోలేరు కదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పండుగ చేసుకోవడానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే యాదవులకు మరింత మేలు జరుగు తుందని భావించామని,ప్రభుత్వం నుండి అందే గొర్రెలను సైతం రద్దుచేసి మా డీడీలు మాకే ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం 20 గొర్రెలను ఒక పొట్టేలు ఇచ్చారని నేడు ఉన్న ప్రజా ప్రభు త్వం 40 గొర్రెలు 2 రెండు పొట్టేలు ఇస్తారని ఆశపడ్డామన్నారు. యాదవుల ఆశలను నిరాశలు చేస్తూ తమ డీడీలు తమకే ఇస్తున్నామని చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. నేటికైనా ప్రజాప్రభుత్వం స్పందించి యాదవుల సమ స్యలను పరిష్కరించాలని గొర్రెలను పంపిణీ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ భూములను సైతం గొర్ల మందలు మేపేందుకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు వేముల లక్ష్మయ్య, నాయకులు కణవీణ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఎస్టేట్ జీఎం

**సూర్య సెంటినరీ కాలనీ**

కొత్తగూడెం ఎస్టేట్ కార్యాలయంలో బుధవారం జీఎం(ఎస్టేట్) నలజాల రాధాకృష్ణ విధులలో చేరారు. ఆయన ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ఏజీఎం నుండి జీఎంగా పదోన్నతి పొందారు. జీఎం గా పదోన్నతి ఇచ్చి ఎస్టేట్ విభాగానికి బదిలీ చేశారు.

## ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వచ్చిన జంగిటి రాజశేఖర్‌కి స్వాగతం పలికిన ఉద్యోగులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఆర్జీత్రి ఏరియా రక్షణ అధికారిగా పని చేస్తూ ఓసి1 గని ప్రాజెక్టు అధికారిగా బదిలీపై వచ్చిన జంగిటి రాజశేఖర్ కి ఘన స్వాగతం పలికిన గని ఉద్యోగులు మొదట గని ఆవరణలో గల శ్రీ భద్రకాళి ఆలయంలో స్వాగతం పలికి ఆలయ పూజారి సముద్రాల విజయ సారధి అమ్మవారికి పూజల అనంతరం ఐఎన్టియూసి కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్ జక్కుల దామోదర్ రావు పుష్పగు చ్ఛము మొక్కను అందిస్తూ, శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు తదుపరి ప్రాజెక్ట్ ఆఫీస్ వరకు వెంటవెళ్ళి కార్యాలయంలో శాలువాతో ఘన స్వాగత సన్మానం చేశారు అందరి పరిచయం అయ్యాక గని విషయా లు మాట్లాడుతూ ఓసి1 ఉద్యోగులు ఎప్పుడు అన్ని రికార్డులలో ముందుంటా రని గత అధికారుల కంటే మిన్నగా సురక్షితంగా పనులు నడుపుకొనుటకు సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దుగ్యాల తిరుపతిరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయభాస్కర్, అధికారులు ఏ.మధు, కే కిషన్ డివై పీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో విద్యార్థులకు వైద్య శిబిరం

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కోహిణి ఫౌండేషన్" ద్వారా ఎన్టీపీసీ యాజమాన్యం వారి ఆర్థిక సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఐరన్ హెల్తీ చైల్డ్" 182 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు మందులు ఇవ్వడం జరిగింది. 3 నెలల కోర్సు వాడలని సూచించారు.దంత సమస్యలు ఉన్న వారికి రెండవ విడత ట్రీట్ మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం వైద్యులు అచ్యుత్, శివచందన, డాక్టర్ విఖాత, డాక్టర్ చందన,ఇంచార్జి హెచ్.ఎం మల్ల రాంకిషన్ రావు, శ్రీనివాస్,ఉపాధ్యాయులు సంపత్,రాణి, మంగ, శ్రీ దేవి, స్వరూప పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గం లో 12,500 మంది ఓటర్లుగా పట్టభద్రుల నమోదు

**సూర్య, హుజురాబాద్.**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్ , అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనేందుకు గాను హుజురాబాద్ నియోజకవర్గం లో బుధవారం సాయంత్రం వరకు 12,500 మంది పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనడానికి పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ సెప్టెంబర్ 30 నుండి అవకాశం కల్పించింది. నవంబర్ 6న చివరి రోజుగా నిర్ణయించింది. పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఆన్ లైన్ లో, ఆఫ్ లైన్ లో ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఆయా ప్రాంతాల్లోని రెవెన్యూ కార్యాలయంలో పట్టబద్రులు తమ సర్టిఫికెట్లను




అందజేయాలని ఎన్నికల సంఘం ప్రకటించింది. బుధవారం పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో పట్టబద్రులు రెవిన్యూ కార్యాలయాలకు వచ్చారు.కాగా హుజురాబాద్ మండలంలో 4469 మంది, జమ్మికుంట మండలంలో 3007 మంది, వీణవంక మండలంలో 2062 మంది, ఇల్లందకుంట మండలంలో 1112 మంది, కమలాపూర్ మండలంలో 18 50 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం 12,500 మంది పట్టబద్రులు నమోదయ్యారు. పాత హుజురాబాద్ డివిజన్లో నీ సైదాపూర్ మండలంలో 1692 మంది ,శంకరపట్నం మండలంలో 1982 మంది, ఎల్కతుర్తి మండలంలో 850 మంది, భీమదేవరపల్లి మండలంలో 1407 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. కాగా ఆన్లైన్లో బుధవారం రాత్రి వరకు అవకాశం ఉండడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంటే ఈసారి ఓటర్ల నమోదు పెరిగిందని చెప్పవచ్చు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

## - విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని స్థానిక అధికారులకు సూచించారు. ఏ ఇల్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ



పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ , నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాల లో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం ,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీ మాల తహసీల్దార్ ఎండి వకిల్, ఎంపీడీవో రామ్మోహన చారి, డిటి గర్రెపల్లి శంకర్, ఎంపీఓ గోవర్ధన్, ఏవో నాగార్జున, ఏటీఎం కనుకయ్య, ఆర్ ఐ బండ రాజేందర్, ఏ ఈ ఓ సి హెచ్ రమేష్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యకు పరిష్కారం చూపాలి

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజి) ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది.పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే




ప్రజల గురించి, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది తో మాట్లాడి డయాల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలం కి చేరుకొన్న టైం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. నైట్ టైం లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తప్పనిసరిగా సేకరించాలని మరియు బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు అడిగి తెలుసుకోవడం జరిగింది. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. స్కూల్స్, కాలేజీ, ప్రధాన కూడాళ్ళ వద్ద విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ నక్క ప్రసాద్ రావు, ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఉన్నారు.



# ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరిగే విధంగా చూడాలి

## - మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం

## - జిల్లాలో పర్యటించిన ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్

**సూర్య గంగాధర**


ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా కొనుగోళ్లు సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఇంచార్జీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం గంగాధర మండలం మధురానగర్ లో ఐ.కి.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐకేపీ సెంటర్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, సెంటర్లలో వరి ధాన్యాన్ని క్లీనింగ్ చేసి కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని వేగవంతం చేయాలని అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని అధికారులకు ఆదేశించారు కమిషనర్ ఆరబోసిన ధాన్యం యొక్క తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొన్నారు.

# సమాచారం హక్కుచట్టం కొరకు సమాచారం లేదు..!

## - బోర్డులోనే కనబడుతుంది నిర్లక్ష్యం..?

**సూర్య గంభీరావుపేట**

ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం హక్కు చట్టం అధికారులకు సంబంధించిన సమాచారం లేకుండా పోతోంది. ఒకవేళ ఉన్న పాత అధికారుల పేర్లు ఫోన్ నంబర్లు ఉంటున్నాయి. అధికారులు మారిన బోర్డులను మార్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు




చట్టం 2005 అపహాస్యంగా మారుతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇది ఉంది లేనట్టుగా తయారైంది. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి పౌరుడు ఈ చట్టం ఉపయోగించుకొని ప్రభుత్వం నుంచి సమాచారం పొందవచ్చు. అందుకే ఈ చట్టం ప్రకారం సమాచారం అందించే బాధ్యులైన సిబ్బంది వివరాలు ఇలా బోర్డులపై ప్రతి కార్యాలయంలో ప్రదర్శించాలనేది ప్రాథమిక నిబంధన తద్వారా ఈ చట్టాన్ని అందరూ ఉపయోగించుకునేలా చేయడం అసలు లక్ష్యం. ఇంత ప్రాధాన్యం కలిగిన సమాచార హక్కు చట్టం 2005 బోర్డు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముందు భాగంలోని గోడపై ఈ విధంగా కేవలం అరకోర సమాచారంతో దర్శనమిస్తుంది.ఆ బోర్డులో ప్రదర్శించిన సహాయ సమాచార అధికారి పేరు ప్రజా సమాచార అధికారి పేరు సహాయ ప్రజా సమాచార అధికారి పాత అధికారుల పేర్లు ఉండడం విశేషం.దీనికి తోడు సమాచార అధికారి పేరు నెంబర్ ఓ కాగితం మీద రాసి అంటించారు. ఈ బోర్డు దుస్థితి ఈ కార్యాలయం లోని పరిస్తుతులను అద్ధం పడుతోందనే వాఖ్యలు కూడా విని పిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఈ బోర్డు ను స్పష్టంగా అన్ని సక్రమ వివరాలతో ఏర్పాటు చేయాలనీ దరఖాస్తు చేసిన వారికీ తప్పక సమాచారం కూడా అందించాలని సమాచార హక్కు చట్టం -2005 ప్రస్తుతం పని చేస్తున్న అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లు బోర్డు లపై తప్పక రాయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రామగుండం నగరంలో అరాచక పాలన సాగుతోంది

## - అక్రమ కుల్చివేతలు ఆపకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం
## - రామగుండం మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న చిరువ్యాపారుల దుకణాలను అభివృద్ధి పేరుతో కూల్చివేయడం సరికాదని, నగరంలో అరాచక పాలన సాగుతోందంటూ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కూల్చివేతలకు నిరసనగా ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ సింగరేణి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇద్దరు కలిసి పట్టణాన్ని సుందరీకరణ పేరుతో చేస్తున్న విధ్వంసం పై మండిపడ్డారు. రోజువారి ఉపాధి పొందుతున్న చిరు వ్యాపారస్తుల వ్యాపార సముదాయాలను కూల్చి వేస్తున్న అధికారులు, తిరిగి వారికి ప్రత్యామ్నయం కల్పించడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. కూల్చివేతల తర్వాత తిరిగి నిర్మించే తీరుపై ఎటువంటి స్పష్టత లేదని, ఇప్పటికే ప్రభుత్వం నిధుల కొరతతో ఉన్న సమయంలో పట్టణంలో ఉన్నటువంటి ప్రధాన వ్యాపార సముదాయాలను కూల్చివేయడం ద్వారా తిరిగి వాటిని ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తూ కూల్చివేతలు చేపట్టడం సరికాదని, అధికారుల వద్ద కూల్చివేతల తర్వాత తిరిగి నిర్మించే కట్టడాలపై ఖచ్చితమైన నివేదిక, నిధులు ఉన్న సమయంలో మాత్రమే కూల్చివేతలు చేపట్టాలని, అనవసరంగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కూల్చివేతలు చేస్తే మళ్లీ ఆ స్థలాలు అన్యాక్రాంతమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కూల్చివేసిన వ్యాపార సముదాయాలకు సంబంధించి తిరిగి మళ్లీ ఏదో ఒకచోట వారికి వ్యాపారాలు చేసుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో వెంటనే కూల్చివేతలను అధికారులు నిలిపివేయాలని చందర్ డిమాండ్ చేశారు. అనేక మంది వ్యాపారస్తులు కూల్చివేతల ద్వారా రోడ్డున పడ్డారని వారికి ప్రభుత్వం ఉపాధి చూపించాలని కోరారు. రోడ్డు వెడల్పు చేయడం ద్వారా ప్రస్తుతం నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగిన తర్వాతనే మిగతా నిర్మాణాలను తొలగించాలని, అందరిని రోడ్డున పడేసి అభివృద్ధి చేస్తామనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు నష్టపోయిన వారికి న్యాయం చేయాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని చందర్ హెచ్చరించారు. అనంతరం నగరంలో కూల్చివేతలు నిలిపి వేయాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి శివకుమార్, శ్రీనివాస్, కవిత సరోజిని, నాయకులు అచ్చే వేణు, నారాయణ దాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, నూతి తిరుపతి, శంకర్, సదానందం, మేతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు, చల్లగురుగుల మొగిలి, ముద్దసాని సంధ్యా రెడ్డి, ఇరుగురాళ్ల శ్రావణ్ తదితరులతో పాటు ముఖ్య కార్యకర్తలు, బాధితులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలోకి అక్రమంగా చొరబడ్డారంటూ 33 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు పై పోలీసులు కేసు నమోదు చేశారు.

# మాదకద్రవ్యాల పట్ల విద్యార్థినీలు జాగ్రత్త వహించాలి

## - సీ ఐ కృష్ణ

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల సెస్ ప్రభుత్వ బాలికల కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థినులకు మాదక ద్రవ్యాల నిరోధకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు,వాటిని రవాణా చేసే వారికి,వాడే వారికి విధించే శిక్షల గురించి వివరించడం జరిగింది. విద్యార్థినులు తమ కుటుంబాన్ని,చుట్టూ పరిసరాలను గమనిస్తూ ఎవరైనా డ్రగ్స్ వాడుతున్న,సరఫరా చేస్తున్న పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని తెలిపారు.కళాశాల విద్యార్థినులు మాదక ద్రవ్యాల నిరోధకత అవగాహన గురించి వేసిన పెయింటింగ్స్ను పరిశీలించి అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వాడే వ్యసన పరులపట్ల అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని,సమాజాన్ని గమనిస్తూ ఉండాలని, ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనంతరం విద్యార్థినుల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మడుపు నవీన్ రెడ్డి, కళాశాల ప్రహరీ కమిటీ సభ్యులు కళాశాల లెక్చరర్ ఎం.మురళీ, పోలీస్ కానిస్టేబుల్ స్వామి,పేరెంట్స్ రాజు, విద్యార్థినులు సంయుక్త, శివాని, లెక్చరర్స్ సీతారాము, శ్రీనివాస్, అఫ్రోజ్ సుల్తానా, సునీత, జబీఉల్లా, గంగరాజు, అనిత పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామములో గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నా ఎలగందుల భూమయ్య గత కొద్ది రోజుల నుండి ఆరోగ్యం బాగులేక చాలా ఇబ్బందుల్లో ఉన్నాడని రెడ్డిగాని రాజు ద్వారా తెలుసుకున్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆపన్న హస్తం అందించే తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు కు చెప్పిన వెంటనే నేదునూరు గ్రామానికి వచ్చి భూమయ్య ను పలకరించి, ధైర్యం నింపి, ఆయనకు హాస్పిటల్ ఖర్చులకు గాను 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.తనకు ఆర్థిక సహాయం చేసిన శ్రీనివాస్ రావు కు భూమయ్య కుటుంబ సభ్యులు రెడ్డిగాని రాజు కృతజ్ఞతలు తెలిపారు, ఆయన వెంట వచ్చిన వారిలో, కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల SCసెల్ అధ్యక్షులు రెడ్డిగాని రాజు, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, లక్ష్మణ్ రావు, గ్రామ కార్యకర్తలు రెడ్డిగాని మొగిలి, నీలం జగన్ రెడ్డి,అనిల్, కుమార్, మల్లయ్య, పాల్గొన్నారు.

# ప్రయాణికులకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు

## - డిఎం రవీంద్రనాథ్

**సూర్య హుజురాబాద్**

కార్తీక మాసం సందర్భంగా వివాహాలకు, శుభకార్యాలకు, విజ్ఞాన, విహార యాత్రలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకునే వారికి తగ్గింపు ధరలో ప్రయాణికులకు అందుబాటులో బస్సులను అందిస్తున్నట్లు హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వి. రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సేవలో ఆర్టీసీ నిత్యం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే వివాహాది శుభకార్యక్రమాలకు తక్కువ ధరలో బస్సులను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం దర్శించాలనే భక్తుల కోసం ఈనెల 13న ప్రత్యేక సూపర్ లగ్జరి బస్సును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ బస్సు 13న సాయంత్రం 3 గంటలకు హుజురాబాద్ నుండి బయలుదేరి హైదరాబాద్, కాణిపాకం, వేలూర్, గోల్డెన్ టెంపుల్ నుండి అరుణాచలం చేరుకుంటుందని అన్నారు. తిరుగు ప్రయాణంలో 15వ తేది రోజున బయలుదేరి అలంపూర్ జోగులాంబ శక్తి పీఠం గుండా హైదరాబాద్ నుంచి హుజురాబాద్ కు తేది 16 వ తేదీ రోజున చేరుకుంటుందని అన్నారు. ఈ ప్రయాణానికి పెద్దలకు 4,500 రూపాయలు, పిల్లలకు 3800 రూపాయలు ఛార్జ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ కార్యాలయంలో లేదా 9959225824, 9704833971 లను సంప్రదించాలని ఆయన కోరారు.

# మత్తుకు బానిస అయితే జీవితాలు చిద్రం

## - ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ గౌడ్

**సూర్య, హుజురాబాద్**




విద్యార్థులు, యువత విద్యను అభ్యసిం చే సమయంలో అన్ని రంగాల్లో అవగా హన కల్పించుకోవాలని, మత్తుకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాల ని, వాటికి బానిసైతే జీవితాలు చిద్రమవుతాయని హుజురాబాద్ ఎక్సైజ్ సిఐ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని ఎంజెపి పాఠశాలలో విద్యార్థులకు కాన్షియస్ నెస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు, మాదకద్రవ్యాలతో అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, అప్పుడే వారి జీవితం ఉజ్వలంగా మారుతుందని అన్నారు. మత్తుకు బానిస కావడం వల్ల జీవితం నిరర్థకమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం మత్తుకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం. సంపత్, రాజిరెడ్డి, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, ఈసిఎస్ నవీన్, చిరంజీవి, శృతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సహకార వ్యవస్థ మరింత భలోపేతం కావాలి

## - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మంత్రితో సంస్థ డైరెక్టర్ మర్యాద పూర్వక భేటీ

**సూర్య సైదాపూర్**



ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్మెంట్, భారత ప్రభుత్వ సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేశన్ బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమై సంస్థ శిక్షణా కార్యక్రమాల గురించి చర్చించారు.ఐసీఏమ్ చేస్తున్న కృషికి మంత్రి ప్రశంసలు వ్యక్తం చేశారు.కేంద్ర సహకార శాఖ సూచనలు మేరకు జిల్లా స్థాయిలో సహకార సంఘాలను బలోపేతం చేసే దిశ గా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ మాడ్యూళ్లను అభివృద్ధి చేయాలని మంత్రి సిఫార్సు చేశారని డాక్టర్ యస్. ఎల్.ఎన్.టి శ్రీనివాస్ పేర్కొన్నారు.నూతన శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో డాక్టర్ గణేషన్ ను,డాక్టర్ శ్రీనివాస్ ను రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాగలనని మంత్రి చెప్పినట్లు చెప్పారు.

# కులగణలో అందరు సమాచారం ఇవ్వండి

## - బీసీ సంక్షేమ సంఘం తిమ్మాపూర్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో బుధవారం రావుల శ్రీనివాస్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం తిమ్మాపూర్ మండలం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో కుల గణ జరుగుతున్న సందర్భంగా 6 వ తేదీ నుండి ఈ నెల ఆఖరి వరకు సర్వే జరుగుతుంది. ప్రజ లు, అందరు కుల గణలో సమాచారం అధికా రులకు ఇవ్వండి, మన రాష్ట్రము లో 2011 వ సంవత్సరంలో కుల గణ చేశారు. ఇప్పటి వరకు జనాభా లెక్కలు చేయలేదని, ఇప్పుడు కులగణనా వల్ల సామజిక న్యాయం జరుగుతుంది, కులాల వారీగా రిజర్వేషన్ చేయాలని అన్ని కులాలకు ఆర్థికంగా న్యాయం జరుగుతుంది, ఈ సర్వే వల్ల పేద, బడుగు బలహీన వారికి సమన్యాయం జరుగుతుంది, మీ ఇంటికి అధికారులు వచ్చినప్పుడు సానుకూలంగా వారు అడిగిన సమా చారం ఇవ్వాలి, ఈ సర్వే వల్ల రాష్ట్ర బడ్జెట్, అంచనా, ప్రజలకు, అభివృద్ధి కి ఎంత జనాభా వున్నా ప్రకారం బడ్జెట్ కేటాయించటం జరుగుతుంది, బీసీ సంక్షేమ సంఘం కుల గణ చేయడానికి గత పది సంవత్సరాలనుండి పోరాటం చేస్తుంది స్థానిక ఎన్నికలలో కుల గణ చేసిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది కుల గణలో ఎవరి కులం వారు సర్వే లో అధికారులకు తప్పనిసరిగా వ్రాయించుకోవాలి, ఎందుకంటే ఎవరి కుల జనాభా ఎంత ఉంది తెలుస్తుంది, దాని ప్రకారం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుంది బీసీ జనాభా రాష్ట్రము లో దాదాపు 60% వుంది బీసీ లకు ప్రభుత్వం బీసీ లకు 52% రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము, ప్రజలందరు కుల గణ సర్వే లో సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు.

# ప్రజా పాలనలో సర్పంచులు భాగం కాదా

## - తాజా మాజీ సర్పంచ్‌ల సమన్వయ కమిటీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సర్పంచుల జీవితాలను చావు దెబ్బ కొడుతున్న ప్రజా పాలనలో సర్పంచులు బాదం కాదా అని తాజా మాజీ సర్పంచుల జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం తాజా మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులపై స్థానిక జిల్లా కేంద్రంలోని లహరి గ్రాండ్ బంకేట్ హాల్ లో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి బిజెపి పార్టీ ఆడేపు రవి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు వరద వర్ధవల్లి స్వామి గౌడ్, ఎంఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్,వీర్నపల్లి ఎంపీటీసీ మల్లారపు అరుణ్,జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బుస వేణు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, వివిధ సామాజిక ఉద్యమ కారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు సలహాలు సూచనలు, అభిప్రాయాలు తెలియజేశారు. భవిష్యత్తులో సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై చేసే ఉద్యమంలో వారు సూచించినటువంటి సలహాలను సూచనలు పాటిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని సర్పంచుల జేఏసీ అన్నారు.తాజా మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లుల పోరాటం వెనుక పార్టీ,వ్యక్తి కానీ లేదనే విషయాన్ని సర్పంచుల ఉద్యమాన్ని కామెంట్ చేసే వ్యక్తులు గ్రహించాలని జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్ హితవు పలికారు.అదే విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు,మూసి సుందరీ కరణకు,రాష్ట్ర అప్పుల మిత్తులు కట్టడానికి, డబ్బులు ఉన్నప్పుడు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించడంలో మనస్ ఎందుకు రావడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల జేఏసీ గౌరవ అధ్యక్షులు చాకలి రమేష్,బొజ్జం మల్లేష్ కార్యదర్శులు గున్నాల లక్ష్మణ్,చల్ల నారాయణ,కోల నరసయ్య,సంయుక్త కార్యదర్శిలు కీర్తి రెడ్డి వెంకట నరసింహారెడ్డి, గాండ్ల సుమతి, తాడేపు ఏళ్ళం,దోమకొండ ఎల్లం, కార్యవర్గ సభ్యులు చిట్టినేని శ్రీనివాసరావు,సోషల్ మీడియా కన్వీనర్ ఆరె మహేందర్,పీట్ల సతీష్,పాల్గొన్నారు.

---

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి, గుల్లకోట,చర్ల పల్లి గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి బుధవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వరి ధాన్యం కొనుగోలు జరిగే విధంగా చూడాలని,ఎటువంటి ఇబ్బందీ ఉన్న తన దృష్టికి తీసుకురావాలని,మార్కెటింగ్ అధికారులు, నూతనంగా నియమకైన మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలనీ, ,ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,ఏపీఎం చంద్రకళ ,సహకార సంఘం చైర్మన్ గుడా రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి, మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్, తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సంగ రమేష్, గాజుల విజయ్, గేల్లు శ్రీనివాస్, పూదరి రమేష్, సోమిశెట్టి రమేష్, బంద్ర గంగాధర్, హలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**- అనంతగిరి బ్రిడ్జి నిర్మాణానికి 1.55 లక్షలు మంజూరు చేసిన సిఎం**

**సూర్య. ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో మండలంలోని అనంతగిరి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరగా, వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ 1ఒక కోటి 55 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలాభివృద్ధికి నిధులను ఎమ్మెల్యే అడగడంతోనే మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతగిరి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.అనంతగిరి గ్రామానికి బ్రీడ్జ్ కావాలని అడగగానే కోటి 55 లక్షల నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సత్యనారాయణ లకు మండల ప్రజల పక్షాన, అనంతగిరి గ్రామ ప్రజల పక్షాన, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

---

## బ్యాడ్మింటన్ కోచ్ గా రామకృష్ణ బిందు మాధవన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బ్యాడ్మింటన్ కోచ్‌గా రామకృష్ణ బిందు మాధవన్ జిల్లా యువజన, క్రీడా శాఖకు నియమితులైనారు. బుధవారం రోజున జిల్లా యువజన, క్రీడా శాఖకు కలెక్టర్ అనుమతి తో వన్ ఇయర్ డిప్లొమా పూర్తి చేసిన బ్యాడ్మింటన్ కోచ్ కొత్తగా నియమించబడ్డారు. కావున కరీంనగర్ జిల్లాలోని క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

## ఇల్లందకుంటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ రాణి బుధవారం ప్రారంభించారు. వర్షాకాలంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని, దళారి వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ నాగరాజు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

---

## జగిత్యాల పరిసర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పరిసర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని 44వ వార్డు లో 10 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు.అనంతరం నిత్య జనగణమన కార్యక్రమంలో భాగంగా జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో తనవంతుగా నిరంతరం కృషి చేస్తా అన్నారు. జగిత్యాల పట్టణంలో పార్కులు, మార్కెట్ లు,స్మశాన వాటికలు, డివైడర్‌లు, ఓపెన్ జిమ్‌లు, సమీకృత మార్కెట్,డబల్ బెడ్ రూం ఇండ్లు,చెట్లు,నర్సరీలు,మినీ ట్యాంక్ బండ్,బ్లాక్ స్పాట్ రోడ్డు,యవర్ రోడ్డు 1000 మీటర్లు విస్తరణ,14 జోన్ల 120 సర్వే నెంబర్ లుమార్పు,సోషల్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ఏర్పాటు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జగిత్యాల పట్టణ పారిశుధ్యం కోసం 16 నూతన ఆటోలు కొనుగోలు చేయటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, చరన్, వంజరి సంఘం అధ్యక్షులు అంజనేయులు,నాయకులు దుమలా రాజ్ కుమార్, పెద్దింటి రాజు, దాసు, రాము, డీక్ర్స్,గోపి,రాములు,కౌన్సిలర్ లు, నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- 16 వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి**

**సూర్య-కోరుట్ల**



సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి వార్డు ప్రజలను కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు వార్డులో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూసేందుకు ఈ సర్వే చే పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు పొందని, వారు పొందే వారిని గుర్తించడం ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని వార్డు ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందని ఆరోపించారు. ఇల్లు లేని పేదలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు రూ 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, అంగన్వాడీ టీచర్ ప్రభ, కాంగ్రెస్ యూత్ నాయకుడు బలిజ శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పత్తి కృష్ణారెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తాండ్ర లక్ష్మణ్ కుమారుడు తాండ్ర శ్రీహస్ మంగళవారం కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. శ్రీహస్ మృత దేహన్ని బుధవారం టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి సందర్శించి పూలమాలలు వేసి పరామర్శించారు. మృతికి గల కారణాలు మృతుని తండ్రి లక్ష్మణ్ ను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, అలె మధుసూదన్, జునుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీష్ రెడ్డి, గడ్డం కుమార్, నారాయణ దాస్, కార్తీక్, సోహెల్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి నర్సయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం సిరిసిల్ల నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి పరామర్శించారు. నర్సయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేందర్ నాయకులు గుడికాడి కుమార్ గణేష్ అజ్మీరా భాస్కర్ నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య రుద్రంగి**



విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు, రుద్రంగి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ప్రత్యే క సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఈనెల 1వ తేదీ నుండి డైట్ చార్జీలు పెంచిందన్నారు, తద్వారా విద్యార్థులకు వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు, ఐదుసార్లు పండ్లు అందివ్వడం జరుగుతుందన్నారు, అలాగే సబ్బులు నూనె ఇతర కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు, పది సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు, విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంఘం న్యాయ సలహాదారులుగా శ్రీధర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారులుగా పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామానికి చెందిన కుడిక్యాల శ్రీధర్ నియమించిన్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ సలహాదారులు కుడిక్యాల శ్రీధర్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ఎల్లప్పుడూ తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, తన నియమాకానికి సహకరించిన జిల్లా ఫోటోగ్రాఫర్లకు, అసోసియేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితుల సమస్యలు పరిష్కరించకుంటే రణరంగమే...!

## - కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం - రైతుల ఉసురు పోసుకోకండి

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు రెండో విడత నిధుల విడుదల విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తూ దళితులను ఇబ్బందుల పాలు చేస్తుందని, ఈనెల 20 లోగా వారి సమస్య పరిష్కరించకపోతే దళితులతో కలిసి రణరంగమే చేస్తామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రధమంగా హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులను అభివృద్ధి చేయడం కోసం అప్పటి సీఎం కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ లో దళిత బంధు పథకాన్ని ప్రారంభించారని అన్నారు. దళిత బంధు పథకం కింద నియోజకవర్గంలోని 20వేల దళిత కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్ లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని అసత్య ఆరోపణలు చేస్తూ బదనాం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలలో పలుమార్లు దళిత బంధు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి భట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారో దళితులకు జవాబు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దళిత బంధు విషయంలో కాంగ్రెస్




ప్రభుత్వం రాజకీయం చేస్తుందని, వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్ కు అందజేస్తానన్నారు. ఈనెల 20లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను, ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు.

**- పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని, పంట పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు. ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని, మిగిలిన 60 శాతం రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 90 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు. రైతులను రుణమాఫీ, బోనస్, రైతు భీమా, రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగమించిందన్నారు. రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు, కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొండ్ర నరేష్, తొగరు సదానందం, మారేపల్లి సుశీల, కుమారస్వామి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్ పాల్గొన్నారు.

## దళిత ఎస్ఐ బలవణ్మరణానికి కారకులను శిక్షించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేటలో పని చేసిన దళిత ఎస్ఐ శ్రీరాముల శ్రీను బలవన్మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయ పోరాట సంఘీభావ కమిటీ ప్రతినిధులు గురిమిల్ల రాజు, డా. జిలుక శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఎస్ఐ శ్రీనును పైఅధికారి కులం పేరుతో వేధించాడని ఆరోపించారు. అధికారి వేధింపులు పడలేక శ్రీను పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశానని ఇచ్చిన మరణ వాంగ్మూలం ప్రకారం సదరు అధికారిని ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. నిందితులకు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, మృతుడి భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పోరిక ఉదయ్ సింగ్, చక్రవర్తి, ఆరేపల్లి క్రాంతి కిరణ్, మొగిలి, ఎర్ర మోహన్ కృష్ణ, బాధిత కుటుంబ సభ్యురాలు శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 లో డీపీఓ వీర బుచ్చయ్య పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా సెంటినరీ కాలనీలో సింగరేణి కార్మిక కుటుంబల నీటి సమస్యలపై బుధవారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర.బుచ్చయ్య పర్యటించారు. సింగరేణి ఉన్నత అధికారులను పిలిపించి ఇక్కడ నీటి సమస్యలపై సింగరేణి అధికారులను డీపీఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి కార్మిక కుటుంబలకు నీటి సమస్యలపై ప్రత్యామ్నాయ మార్గ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సింగరేణి అధికారులు ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో ఇంతకు ముందు వేసినటువంటి 3 బోర్ల కు మోటర్లు బిగించి వాటి ద్వారా ఫిల్టర్ బెడ్డుకు పంపించి అక్కడి నుండి సెంటేనరి కాలనీ వాసులకు నీటి సరఫరా చేస్తామని సింగరేణి అధికారులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ డీజీఎం బీ.రాజేంద్ర కుమార్,డివైఎస్.ఈ రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, జియాల జిస్ట్, మాజీ జడ్పీటీసీ గంట రమణారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యార్థినికి కాంస్య పతకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేది నుండి 4 వ తేది వరకు ఆసిఫాబాద్‌లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ -2024లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలోనే ఎక్కువగా సాధన చేసి, తన అత్యుత్తమ ఆటతీరు కనబరిచి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించడం పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకి గర్వకారణం అని కాంస్య పతకం సాధించిన విద్యార్థినిని, పతాక సాధనలో కృషి చేసిన పిఇటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొని అభినందించారు.

## గొల్లపల్లిలో పరమేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మార్కెట్ కమిటి పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని పరమేశ్వర కాటన్ ఆగ్రో ఇండస్ట్రీస్ లో బుధవారం సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు చేసే పత్తి తేమ శాతం 8 ఉంటే ధర రూ. 7521లు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు తాము విక్రయించే పత్తిని తేమ శాతాన్ని 8 నుండి 12 శాతం వరకు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ శాతం లోపు ఉన్న పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, కమాన్పూర్ మార్కెట్ కమిటి కార్యదర్శి ఈర్ల సురెందర్, సీసీఐ అధికారి గజేంద్ర తైవాడే, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం రాజ్ కుమార్, అగర్వాల్, కృష్ణ ఆగార్వాల్, రైతు సంఘం నాయకులు శశిభూషణ్ కాచే, రైతులు పాల్గొన్నారు.

## బీ. ఆర్. ఎస్. వీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా కొయ్యడ కుమార్ యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీ. ఆర్. ఎస్. వీ) అధ్యక్షులుగా రొంపకకుంట గ్రామానికి చెందిన కొయ్యడ కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మబ్బు హరికృష్ణ (పెంచికల్ పేట్), ఉపాధ్యక్షులు అనవేన అశోక్ (జూలపల్లి), చిప్పకుర్తి రాజ్ కుమార్ కమాన్ పూర్), కార్యదర్శి పడాల సాయి (పెంచికల్ పేట్ )లు ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి ఆలయం ఆవరణలో కళ్యాణ మండపంలో బీ. ఆర్. ఎస్. వీ మంథని నియోజకవర్గం ఇంచార్జి ఇజ్జగిరి సాకేత్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ నాయకులు బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, ఆకుల గట్టయ్య, కొయ్యడ రవి, పోలుదాసరి సాయి కుమార్, బొల్లంపెల్లి శంకర్ గౌడ్, కాంపెల్లి రవి, సాగర్ల పవన్, గోవిందుల ప్రవీణ్, నామని లింగయ్య, పెండ్లి నారాయణ, చిందం తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 8 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో గురువారం 8 గ్రామలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి తెలిపారు. కల్వచెర్ల, లొంక కేసారం,రత్నాపూర్,నాగేపల్లి, నవాబుపేట, బేగంపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామంలో ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

## రామగిరి మండలంలో 13,900 కుటుంబాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే బుధవారం పూర్తి అయిందని ఎంపీడీఓ బద్రి.శైలజా రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్ తెలిపారు. 13,900 కుటుంబాల సర్వే కొరకు గుర్తించి వారి ఇళ్ళకు స్టిక్కర్స్ అతికించ చడం జరిగింది. ఈ సర్వేకు మొత్తం 106 మంది ఎన్యూమరేటర్స్, 11 మంది సూపర్ వైజర్లు పాల్గొన్నారు. ఈ నెల 9 వ తేది నుండి పూర్తి స్థాయి లో సర్వే నిర్వహించడం జరుగుతుంది.

## దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్న మందకృష్ణ మాదిగ

**- ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలి**

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**



దళితుల ఐక్యతను మందకృష్ణ మాదిగ దెబ్బతీస్తున్నాడని,సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నల్లాల కనకరాజు ఆదేశాలతో మాలల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ అంబేద్కర్ ఆలోచన విధానం తోటి నడవాలని పిలుపునిచ్చారు.సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలని ఆరోపించారు. మాల మాదిగలు కలిసి రాజ్యాధికారాన్ని పొందాలి తప్ప మందకృష్ణ మాదిగ మతతత్వ పార్టీ తోటి సన్నిహిత్యంగా ఉంటూ దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టే కుటిల రాజకీయాలను మానుకోవాలని మందకృష్ణ మాదిగను హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పు మాలలకు అన్యాయం చేసిందని ఆర్టికల్ 341 ఎస్సీ వర్గీకరణ చెల్లదని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందని 59 షెడ్యూల్ కులాల వారిని విభజించి మాలలకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్ కులాలను ఎక్కడ విభజించాలని లేదని సుప్రీం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు.

# సర్వేకొచ్చిన అధికారులను సహకరించండి.

## - జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య చిగురుమామిడి..**

చిగురుమామిడి మండలం, సమగ్ర కుటుంబ సర్వేకి మీ ఊర్లోకి మీ ఇండ్ల కు వచ్చే ఎన్యుమరేటర్లకు ఆదికారులను ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. బుధవారం చిగురుమామిడి మండలం లో పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు.చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో.. చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు



సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు . సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు.చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, సర్వే అధికారులు ,ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ పేరుతో ప్రభుత్వం బోగస్ హామీలు

## - కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి - జెడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేష్

**సూర్య రాయికల్**

బోనస్ పేరుతో ప్రభుత్వం బోగస్ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న దని జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకునే సమయంలో రైతన్నకు ఎలాంటి కష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులదేనని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ 11 నెలల పాలన ఒక విధ్వంసం అని,కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా,వారికి అండగా నిలిచి కొనుగోలు జరిపిన ఘనత కేసీఆర్ సర్కార్ దేనన్నారు.కానీ 11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన చుసిన రైతులు కన్నెర్రా జేసీ,కాలదన్నిన పరిస్థితి కనిపిస్తుందని, అధికారంలోకి వస్తే వరికి



మద్దతూ ధరతో పాటు బోనస్ కల్పిస్తాం అని పేర్కొన్న రేవంత్ రెడ్డి,నేడు సీఎం అయ్యాక సన్న వడ్లకు మాత్రమే బోనస్ అని రైతుల ఆశలపై నీళ్లు చల్లారని ఆమె విమర్శించారు.బోనస్ ప్రకటన,రైతు బంధు పెంపు, రుణమాఫీ,కౌలు రైతుల సహాయం కోసం ఎలాంటి అర్జీలు రైతులు పెట్టలేదన్నారు.బోనస్ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి ది రెండు నాలుకల ధోరణి అని,సీఎం స్థాయిలో ఇచ్చిన ఆయన మాటలకు ఆయనకే విలువ లేదన్నారు.ప్రభుత్వం పనితీరుతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని ,రైతు బోనస్ అన్న ప్రభుత్వం నమ్మిన రైతు కి బోగస్ ప్రభుత్వం అయ్యిందనీ, ఆరు గాలం కష్టపడి పండించిన పంటను రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే తూకం వెయ్యాలనీ ఆమె అన్నారు .రైతులకు ఇబ్బంది కలిగిస్తే బీఆరెస్ ప్రభుత్వం అండగా ఉంటుందనీ ,కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ ఆమె అధికారులను కోరారు.చివరి గింజ కొనే వరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపెల్లి రాణిసాయికుమార్,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,బిఆర్ఎస్ నాయకులు నారాయణ గౌడ్,రాజేందర్ గౌడ్,కొల్లూరి వేణు,రొట్టె శ్రీను,రుక్కు,శ్రీనివాస్ గౌడ్,మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్,కంటే గంగారాం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,సాయి కుమార్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరగాలి

## - ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

## - ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్ళి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల విషయంపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటింగ్ పేరిట మిల్లర్లు ఎవరైనా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోల్లు సాఫీగా జరిగే



విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్నిబ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ప్యాడి ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లీనింగ్ మిషనరీ కానీ మాయిశ్చర్ ధాన్యాన్ని వెంట వెంటనే ధాన్యాన్ని రవాణా చేయాలని ఐకెపి సెంటర్లలో హమాలీల ఇబ్బంది లేకుండా క్లీనింగ్ మిషన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తాలు తప్ప తరుగు వంటివి క్లీనింగ్ అయిన తర్వాత రైతులకు తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రస్తుత సీజన్ ప్యాడ్ ని ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులు సహకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత, %ణూూ, ణమీూ%, అగ్రికల్చర్ ఆఫీసర్, ట్రాన్స్పోర్ట్ యాజమానులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలి

## - జిల్లా ఇంచార్జీ కమిషనర్ కర్ణన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంచార్జీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డీఎస్ఓ, డి.ఎం.ఓ, రైస్ మిల్లర్లు, జిల్లా అధికారులతో సమావేశంలో పాల్గొన్నారు. మిల్లర్లు వారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్యాడి సీజన్లో ప్రతి ఒక్క మిల్లర్ ప్రభుత్వానికి సహకరించాలని ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుంటూ మిల్లర్లు అధికారులకు సమన్వయంతో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. వారంలోగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ట్యాగ్ చేస్తూ దొడ్డు బియ్యం, సన్న బియ్యం తక్కువ ఉన్నప్పటికీ జిల్లాలో పూర్తిస్థాయిలో త్వరితగతిన ప్యాడిని కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఐకేపీ సెంటర్లో ఏర్పాటు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా గన్ని బ్యాగుల కొరత లేకుండా గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచు కోవా లని, ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా యాజ మాన్యులతో మాట్లాడుతూ మానిటరింగ్ చేస్తూ త్వరిగతినన పూర్తి చేయా లని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, %ణూూ, ణమీూ%, అగ్రికల్చర్ ఆఫీసర్, ట్రాన్స్పోర్ట్, యాజమాన్యం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెరిగిన రేట్లకు అనుగుణంగా భూములకు పరిహారం ఇవ్వాలి

## - రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం.

## - గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్.

**సూర్య చిగురు మామిడి.**

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్ పై గ్రామసభ నిర్వహించారు. గౌరవెల్లి ప్రాజెక్టులో కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ప్రస్తుతం ఉన్న రేట్లకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని, పాత పద్ధతిలో నష్టపరిహారము ఇస్తే తాము తీవ్రంగా నష్టపోతామని బాధిత రైతులు మంగళవారం జరిగిన గ్రామ సభలో అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కెనాల్ లో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు ఎంత ఇస్తారో చెప్పకుండా గ్రామ సభ నిర్వహించి సంతకాలు పెట్టమంటే ఎలా పెడతామంటూ మొదటగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం చేపట్టిన సర్వేకు అనుగుణంగా రైతులు సహకరించాలని,రైతులు సహకరిస్తే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.నవాబుపేట గ్రామ పరిధిలో కాలువల నిర్మాణం కోసం 44ఎకరాల భూమిని సర్వే చేశామని అధికారులు పేర్కొన్నారు.ప్రథమ దశలో గ్రామసభ ఏర్పాటు చేసి ఎవరైతే రైతులు భూములు కోల్పోతున్నారో వారి పేర్లను చదువుతూ ఆయా సర్వే నెంబర్లలో ఎవరి భూమి ఎంత పోతుందో,పోయిన భూముల్లో రైతులకు సంబంధించిన బావులు, చెట్లు,షెడ్లతోపాటు పేర్లు తప్పుగా నమోదు అయిన వారివి సరిచేసి రాసుకున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ కిరణ్ ప్రకాష్ తెలిపారు.గ్రామ సభలో కేవలం రైతుల నుండి అభిప్రాయాలు,తప్పుగా నమోదైన వివరాలు మాత్రమే సేకరించి సరి చేశామని,మరోసారి పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని చెప్పారు.కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసిస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, స్పెషల్ డిటి నిఖిల రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**- మహిళ పోలీసు స్టేషన్ , షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన లేదా మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని మహిళ పోలీసు స్టేషన్ , షీ టీమ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ లో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు. షీటీమ్స్




ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమాల్లో మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670759 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు..జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబర్ మాసంలో అందిన ఫిర్యాదులలో , 5 క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 11 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని ఇన్స్పెక్టర్ తెలిపారు. వివిధ స్కూల్లో,కాలేజీలలో,పబ్లిక్ ప్రదేశాలలో, హుజరాబాద్, కరీంనగర్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విద్యార్థినులకు ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో షీ టీమ్ స్టాల్ ఏర్పాటు చేసి దాదాపు 5000 విద్యార్థినులకు అవగాహనా కల్పించామన్నారు. 65 హాట్స్పాట్ నిఘావుంచాగా 5 పోకిరిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని వారి కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న వారు తెలంగాణ పోలీసు వారిచే జారీ చేయబడిన %. ాౌాఖీజు ౄాాా% వినయోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు.

# మానవాళి మనుగడకు మస్జిద్ లు ఆధ్యాత్మిక కేంద్రాలు

**- మౌలానా ఉబేదుర్రహ్మాన్ సందేశం**

**సూర్య కరీంనగర్ టౌన్**

మనిషి యొక్క జీవన ప్రామాణికతకు మానవళి మనుగడకు మస్జిదులు ఆధ్యాత్మిక కేంద్రాలని అతి సుందరమైన మస్జిదులను నిర్మించడం సులభమైన పని కానీ నిర్మించినటువంటి మసీదులలో నమాజ్ ఆచరించే వాళ్లు ఎక్కువగా ఉండేట్లు ప్రతి ముస్లిం చొరవ చూపించినప్పుడే అందమైన జీవితానికి ప్రాముఖ్యత ఏర్పడుతుందని జమియతుల్ ఉలేమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయ ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు, మస్జిద్ టీన్ పోష్ ఖతిబ్ మౌలానా ముఫ్తి ఉబేదుర్రహ్మాన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని బొమ్మకల్ ప్రియదర్శిని కాలనీలో నూతనంగా నిర్మించిన మస్జిదే హఫీజ్ ఆబిద్ బిన్ యూసఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మౌలానా ఉబేద్ రెహమాన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం నిష్కల్మషమైన మనసుతో నమాజ్



ఆచరించినప్పుడే దైవ ప్రసన్నత పొందగలుగుతాడని చెప్పారు. ఏకేశ్వరుడైనటువంటి అల్లాహ్ కు అత్యంత ప్రీతిపాత్రమైన స్థలంలోనే, మస్జిద్ లు నిర్మాణమవుతాయన్నారు. మస్జిద్ మదర్సా, ఖాన్ ఖాల యొక్క పరిరక్షణ ప్రతి ఒక్క ముస్లిం పై ఉందన్నారు. నగరంలోని అస్లమీ మస్జిద్ రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఉన్న తాజ్ బాదాం మిల్క్ యజమాని అద్నాన్ మొహియుద్దీన్ బిన్ హఫీజ్ ఆబిద్ తన తండ్రి అబిద్ బిన్ యూసుఫ్ జ్ఞాపకార్థం స్థలం కేటాయించి లక్షలాది రూపాయల ఖర్చుతో నూతన మస్జిద్ ను నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒకరు తన తల్లిదండ్రుల స్మారకర్థం జ్ఞాపకార్థం సమాజానికి అన్ని విధాల ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. నూతనంగా నిర్మించిన మస్జిదే హఫీజ్ ఆబిద్ బిన్ యూసఫ్ ను ఆబాద్ చేయుటకు, మస్జిద్ చుట్టుపక్కల స్థానికులు నమాజుకు రావాలని, నమాజ్ కు దూరంగా ఉన్నవారిని మస్జిద్ కు చేరువ చేయడానికి ప్రతి ఒక్కరూ స్థానికులు కంకణబద్ధులై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మస్జిద్ ప్రారంభోత్సవం కరీంనగర్ కు చెందిన ప్రముఖ ఇస్లామియా ధార్మిక పండితుడు జమియతుల్ ఉలేమా జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఏతే మాధుల్ హాఖ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, మస్జిద్ ముతవల్లి అద్నాన్ మొహియుద్దీన్, మహమ్మద్ సాద్ మొహియుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఇస్లామియా ధార్మిక పండితులు, ఉలేమాలు, పలు మస్జిదుల ముతవల్లిలు, మస్జిద్ల అధ్యక్షులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్టంలో స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉ పాధ్యక్షులు ముత్తోజు శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ టౌన్**



బుధవారం నగరంలోని ప్రెస్భవన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న బంగారం ధర, పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న కార్పొరేట్ జువెల్లరీలతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు పనులు సన్నగిల్లడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉండడానికి ఇల్లులేక, పిల్లలను చదవించలేక, పూటగడవక, మానసికంగా కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో దాదాపు 200 మంది వరకు స్వర్ణకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలిపారు. త్వరలో మావృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఉంది. అలాగే జరిగితే మరెందరో స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేసిన విధంగా తెలంగాణాలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు. చేసి నిధులు మంజూరు చేసి స్వర్ణకార వృత్తిని కాపాడగలరని కోరారు. కనీసం పెళ్లికి వినియోగించే పుస్తె, మట్టెలయిన స్వర్ణకారుల వద్ద చేయించుకునేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరుతున్నాం. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు 5 వేల పింఛన్, ఇల్లు లేని వారికి పక్కా ఇండ్లు, సబ్సిడీ రుణాలు అందించి మమ్ములను ఆదుకోగలరని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, పట్టణ అధ్యక్షులు రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కదార్ల చంద్రశేఖర్, వెగ్గలం రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కట్ట రాజబ్రహ్మం, ముత్తోజు మహేశ్, జిల్లా కోషాదికారి కడార్ల శ్రీనివాస్ జిల్లా, పట్టణ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ధర్మారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సి పి శ్రీనివాస్

**సూర్య ధర్మారం**



ధర్మారం పోలీస్ స్టేషన్ ను బుధవారంనాడు రామగుండ%శీ% సి పి యం శ్రీనివాస్ సందర్శించారు.పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సిపి పోలీస్ స్టేషన్ సిసిసి పిటేషన్లు వాటి రికార్డులను తనిఖీ చేశారు.సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ అప్ యాక్షన్, ప్రజలు పిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు. తీసుకుంటామని బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులకు అండగా ఉంటాం అని అయన అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు పిడీఎస్ రైస్ గుడుంబా .విక్రయం రవాణా వంటి వాటిపై అసంగిక కార్యకలాపల పై నిరంతర నిఘా ఉంచాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పదే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అయన వెంట ఆడిషనల్ ఢీసి పి (అడ్మిన్ ) సి. రాజు. ఏ సి పి జి. కృష్ణ. సి ఐ ప్రవీణ్ కుమార్ ఎస్ ఐ లక్షమన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు.

**- మండల విద్యాధికారి. సిహెచ్. శ్రీనివాస్ - చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య. ఇల్లంతకుంట**

విద్యార్థులను శాస్త్ర విజ్ఞానం పట్ల ఆకర్షితులను చేసి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసేందుకు జన వేదికఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహిస్తుందని మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సి హెచ్ శ్రీనివాస్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత, మేకల పావని, తిరుపతి లు కలిసి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ 2024సంవత్సరంకు గాను పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ టాలెంట్ పరీక్షలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 8 ,9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చని,పాఠశాల స్థాయిలో తేదీ 7 న(గురువారం) ఉదయము 10 గంటల నుండి 12 గంటల వరకు,అదే మాదిరిగా ఆయా పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను తేదీ 21న



మండల స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. మండలంలో ఉత్తమ ప్రతిభ నుగాంచిన విద్యార్థులను తేదీ: 28న జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎన్నుకోబడతారన్నారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను గాంచిన వారిని రాష్ట్రస్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎంపిక కావడం జరుగుతుందిని తెలిపారు. మహత్తర అవకాశాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులు వినియోగించుకొని చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలను విజయవంతం చేయాలని చెకుముకి సైన్స్ టెస్ట్ మండల బాధ్యులు వి.మహేష్ చంద్ర, పి. అనిల్ కుమార్ లు తెలుపుతూ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వున్నారు.

# ప్రారంభమైన కుటుంబాల సర్వే

**- ఇంటింటికి ఎన్యుమరేటర్లు**

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా బుధవారం కుటుంబాల సర్వేలు అధికారులు ప్రారంభించగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు అతికిస్తున్నారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో జరుగుతున్న సర్వేను హుజురాబాద్ మున్సిపల్ సర్వే ప్రత్యేక అధికారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, పలు వార్డుల్లో పర్యటించి ఎన్యుమరెటర్లు చేస్తున్న కుటుంబాల సర్వేను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు అందజేశారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 63 బ్లాకులలో అధికారులు పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ఆరుగురు ప్రత్యేక అధికారులు వారి వారి బ్లాకులను పరిశీలించారు. సర్వే సందర్భంగా ఎన్యుమరేటర్లకు వస్తున్న సందేహాలను వారు తీర్చారు.

**- సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి....**



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నూతన సర్వేను ఎన్యుమరేటర్లు ప్రభుత్వం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని హుజురాబాద్ మండల పరిషత్ అధికారిని, సూపర్వైజర్ తూర్పాటి సునీత అన్నారు. హుజురాబాద్ మండలంలో ఉన్న గ్రామాలను 78 బ్లాకులుగా విభజించినట్లు ఆమె తెలిపారు. ప్రతి గ్రామంలో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల సర్వే నిర్వహిస్తున్నారని, ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే వారి బ్లాక్ సూపర్వైజర్ ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. గ్రామాలలో జరుగుతున్న సర్వేను హుజురాబాద్ ఎంపీఓ సాగి సతీష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి పర్యవేక్షించినట్లు ఆమె తెలిపారు.